## ఎల్కతుర్తిలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు అరెస్ట్



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ఫంక్షన్ హాల్ సమీపంలో గురువారం ఉదయం సుమారు 11 గంటల 15 నిమిషాల సమయంలో గంజాయి సేవిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఫంక్షన్ హాల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో అనుమానాస్పదంగా కూర్చున్న ఇద్దరు వ్యక్తులను గమనించారు. వారి వద్ద పొగ వస్తుండటంతో తనిఖీ చేయగా, వారు గంజాయి సేవిస్తున్నట్టు గుర్తించారు. అరెస్ట్ అయిన వారు కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామానికి చెందిన దుర్గం కృష్ణకుమార్, సిద్దిపేట జిల్లా లక్ష్మెంపురం గ్రామానికి చెందిన భోనగిరి సాయికిరణ్‌గా గుర్తించారు.వారి వద్ద నుంచి సుమారు 80 గ్రాముల గంజాయి దాని విలువ 4000 వేలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పులి రమేష్ తెలిపారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 10 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


# హెచ్ఐవిపై విస్తృత అవగాహన

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హెచ్ఐవి అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ:** హెచ్ఐవి గురించి ప్రజలలో అవగాహన ఉన్నప్పటికీ ఇంకా విస్తృతమైన అవగాహన పెంచడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో బాగంగా హెచ్ఐవి అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ హెచ్ఐవి గురించి ఇంకా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు ,స్వచ్ఛంద సంస్థలు ముందు వరుసలో ఉండి హెచ్ఐవి నియంత్రణకు కృషి చేస్తున్నారని, వారు నిత్యం ప్రజల్లో ఉంటారని ప్రజలతో ఉన్న సాన్నిహిత్యంతో అవగాహన ,నిర్ధారణ పరీక్షలు చికిత్స విధానం గురించి ప్రజలకు వివరించాలన్నారు. హెచ్ఐవి గురించి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల కృషిని కలెక్టర్ అభినందించారు. వైద్యరంగంలో ఇప్పటికే చాలా పురోగతి ఉందని హెచ్ఐవి విషయంలో కూడా గర్భిణీ నుండి పిల్లలకు రాకుండా నివారించడానికి కూడా మంచి వైద్యం అందుబాటులో ఉందని, ట్రాన్స్ జెండర్లు, వలస కార్మికులు, ఇతర హై రిస్క్ గ్రూపులకు చెందిన వారికి ఈరోజు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితమైన జీవన విధానంతో హెచ్ఐవి నివారణ సాధ్యమని అన్నారు. హెచ్ఐవి బారీనపడిన వారి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి అదాలత్ జంక్షన్ వరకు సాగింది. అదాలత్ కూడలి వద్ద మానవహారం నిర్వహించడం జరిగింది. పట్టణ ఆరోగ్య కేంద్రాలు పోచమ్మ కుంట , లష్కర్ సింగారం,శాయంపేట ఏఎన్ఎంలు, ఆశాలు ఇతర సిబ్బంది, సెయింట్ ఆన్స్ , సెయింట్ జోసెఫ్, ఫాదర్ కొలంబో నర్సింగ్ విద్యార్థులు , మారి, లోడి,ఆర్ డి ఎం ఎం, వార్డ్ ట్రకర్స్, వార్డ్ మై గ్రాంట్స్, వన్ స్టాప్ సెంటర్, లింక్ వర్కర్స్ స్కీమ్, పాజిటివ్ నెట్వర్క్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ రుబీనా, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, కమలాకర్, డెమో వి.అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్. శ్రీనివాస్ ,ఓ.చంద్రశేఖర్, మాధవ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఏ ఆర్ టి ,ఐ సి టి సి ,డి ఎస్ ఆర్ టి సి ఎస్ ఎస్ కె సిబ్బంది ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆస్తులు కాపాడాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో ప్రభుత్వ భూములు, చెరువులు పరిరక్షణ, కోర్టు కేసులు, కౌంటర్లు దాఖలు తదితర అంశాలపై భూపాలపల్లి నియోజకవర్గ రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, సింగరేణి తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా ఎన్నో సంవత్సరాలుగా సాగుచేస్తున్నప్పటికీ భూ హక్కు పత్రాలు లేని భూముల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన రైతులను గుర్తించి సమగ్ర సర్వే నిర్వహించి భూ హక్కు పత్రాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నో ఏళ్లుగా భూమిని సాగు చేస్తున్నా హక్కు పత్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూమిని అమ్ముకోవడానికి వీలు లేకపోవడం, పంట రుణాలు, రైతు భీమా, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు అందకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అలాంటి అర్హులైన రైతులందరికీ భూ హక్కు పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ భారతి మరియు సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ

**ప్రజాపక్షం/జనగామ :** ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజాప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్‌పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్‌రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్‌పై ప్రజలలో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమన్నారు. ఎయిడ్స్ ఒక నివారించలేని వ్యాధి అయినప్పటికీ సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మల్లిఖార్జున రావు, ప్రోగ్రామ్ అధికారి డా. అశోక్, కమల్ హాసన్, శ్రీదేజ, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రతి కుటుంబానికి అంగన్వాడి సేవలు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యం:** ప్రతి కుటుంబానికి అంగన్వాడి సేవలు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ జేసి బెన్షాలోమ్‌తో కలిసి హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో కోదండరాములు, అధికారులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు మంత్రి సీతక్క పర్యటన

**ప్రజాపక్షం/తాడ్వాయిః** మండలంలో నేడు రాష్ట్ర మంత్రి సీతక్క పర్యటించనున్న నేపథ్యంలో ఆమె పర్యటనను విజయవంతం చేయాలని తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఉదయం 7గంటలకు గంగారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభోత్సవానికి అలాగే మండలంలోని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకున్న అంకంపల్లి గ్రామంలో ఉదయం 8.30గంటలకు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి ముఖ్య అతిధిగా, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీకి రాష్ట్ర మంత్రి సీతక్క రానున్న నేపథ్యంలో మండలంలోని జిల్లా మండల నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ కోరారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: ఎస్ఐ సురేష్



**ప్రజాపక్షం/వేలేరు:** ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై ఎ సురేష్ తెలిపారు.గురువారం వేలేరు మండల ఆటో డ్రైవర్ల నూతన కమిటి ఏర్పాటు అనంతరం ఎస్సై ఎ సురేష్‌ను మర్యాద పూర్వకముగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.ఈసంధర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల పాత్ర సమాజంలో చాలా కీలకమైనదని అత్యవసర వేళలో ప్రయాణీకులను సురక్షితంగా గమ్యానికి చేరవేసే బాధ్యత కలిగిన వారు కనుక ప్రతిఒక్క డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు రోడ్డు భద్రతా నియమాలను తప్పని సరిగా పాటిస్తూ మద్యం సేవించ కూడదని ఎవరైన మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు సింగసరం రమేష్, ఉపఅధ్యక్షుడు ఎండి పాష, కోశాధికారి కూరపాటి రమేష్, ప్రధానకార్యదర్శి సదానందచారి, కమిటి సభ్యులు మునిగడుప కిరణ్, మునిగడుప సంపత్, ఏదునూరి రవి, కూంద్రు రాజు, సంగెం రాకేష్ పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నడికూడ:** 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల10న నడికూడ మండల ప్రజా పరిషత్ నందు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొంటున్నారు.అన్ని గ్రామాల సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు,యువకులు,మహిళలు,అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రక్తదానం ప్రాణదానం అని ఒక కుటుంబంలో వెలుగు అని,అంతే కాకుండా ఆపదలో ఉన్న వారికి అదే అమృతం అని మీ రక్తదానం ఒకరి ఉనికికి కారణం అని,వెలిగించును ఎందరో జీవితాలలో వెలుగు దీపంఅని మండల ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు.

## హెచ్‌ఐవి వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/ములుగుః** హెచ్‌ఐవి వ్యాధి పట్ల ప్రజల్లో గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు, జిజిహెచ్ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ములుగు జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ కార్యక్రమంలో హెల్త్..వీక్‌లో భాగంగా హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు, హెచ్‌ఐవి స్క్రీనింగ్ క్యాంపులు, వాక్‌తాన్ నిర్వహించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు, జిజిహెచ్ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి హెచ్‌ఐవి, ఎయిడ్స్ ర్యాలీని ఉద్దేశించి డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్‌రావు మాట్లాడుతూ హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, పరీక్షల నివారణ చర్యలు, కౌన్సిలింగ్ సెంటర్లు, చికత్స గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యవంతులను చేయాలని తెలిపారు. హెచ్‌ఐవి ఎయిడ్స్ నివారణలో ప్రజలు ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఈ వ్యాధిని నివారించవచ్చునని వివరించారు. గ్రామాలలో హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి గ్రామసభలలో ఇతర మీటింగ్‌లలో మాట్లాడాలని తెలిపారు. హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి అనేది ఒక వైరస్ వలన ఒకరి నుండి ఇంకొకరికి హెచ్‌ఐవి వైరస్ కలిగిన రక్త మార్పిడి వలన, కలుషితమైన సిరంజిలా వలన సురక్షితం కానీ సంభోగం వలన ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగన్వేష్, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లకృతి, ఫిజీషియన్ డాక్టర్ బిక్షపతి రావు, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా, హెల్త్ ఎడ్యుకేషన్ భాస్కర్, హెచ్‌ఐవి ఎయిడ్స్ కంట్రోల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ జ్యోతి, లింక్ వర్కర్స్, సంపూర్ణ సురక్ష, నెట్‌వర్క్ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ ఇంజనీర్‌కు దళితరత్న అవార్డు



**ప్రజాపక్షం/గూడూరు :** నిరుపేద కుటుంబంలో జన్మించి తన లక్ష్యాన్ని చేధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గూడూరు మండల కేంద్రానికి చెందిన దళిత బిడ్డకు దళితరత్న అవార్డు వరించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన గజవెల్లి పరమాత్మ చిన్ననాటి నుండి సేవా దృక్పథం కలవాడు. సేవ చేయడం వల్ల ముందుండి అనేక సేవా కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషించేవాడు. లక్ష్యానికి పేదరికం అడ్డుకాదని సాధించి చూపించిన దళితుడే పరమాత్ముడు. బాసరలో ఐఐఐటీలో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో సివిల్ ఏఈగా ప్రభుత్వ ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శ ప్రాయంగా నిలిచాడు. దళితులకు తనవంతు సేవ చేస్తూ సంఘంలో పేరు ప్రఖ్యాతలు పొందాడు. తెలంగాణ ప్రభుత్వం బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ పురస్కారాల్లో రవీంద్రభారతి ఆడిటోరియంలో గజవెల్లి పరమాత్మకు దళితరత్న అవార్డును అందించారు. దళితులకు సంబంధించిన ఆర్టికల్స్, కళాకారులు నైపుణ్యం, పాటలు, కవిత్వాలు అనేక రంగాల్లో కళా నైపుణ్యం కలవాడని, పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఆదర్శ ప్రాయుడుగా నిలిచాడు. తెలంగాణ ప్రభుత్వం దళితరత్న 2026అవార్డును అందించింది. ఈ సందర్భంగా గజవెల్లి పరమాత్మ మాట్లాడుతూ ఈ అవార్డును అందించిన తెలంగాణ ప్రభుత్వం, తన అవార్డుకు సహకరించిన కుల సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రెండవ రోజు ఆర్టీజన్ కార్మికుల సమ్మె



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను విద్యా అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలనీ చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 2వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా హనుమకొండ ములుగు రోడ్ లో గల విద్యుత్ కార్యాలయంలో సమ్మెను ఉదేశించి ఏఐటీయూసీ టీజీ ట్రాన్స్ కో కన్వీనర్, విద్యుత్ జేఏసీ అడ్వైజర్ వద్దేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జేఏసీ కన్వీనర్ కందికొండ వెంకటేష్, ఐలయ్య, మూర్తి,ఆనంద్, రాజన్న, కోటి, రాజేష్, మహిళా నాయకురాలు సృజన, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ములుగుః** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక టిజిఈజేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం వెంకటాపూర్ మండలం బూరుగుపేట ఆశ్రమ పాఠశాల విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు అజ్మీర రాజు నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఎంతో కాలంగా ఆశతో ఎదురుచూస్తున్న పెండింగ్ బిల్లులు డిఏలు, పిఆర్‌సి, సిపిఎస్, సమస్యల వంటి కీలక అంశాలు సంవత్సరాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం పరిష్కరించని యెడలనే రాష్ట్ర జాక్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఉద్యమ కార్యాచరణలను ఏర్పాటు చేసుకున్న సందర్భంగా గురువారం అందులో భాగంగానే ఈ సమావేశం ఏర్పాటు చేసుకొని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేటప్టడం జరిగిందని ఇక ముందు జేఏసి ఆధ్వర్యంలో చేపట్టబోయే నిరసన ఉద్యమాలు తీవ్రతరం కాకముందే ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని సమస్యల పరిష్కారం చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు రమేష్ బాబు, సురేఖ, శరత్ బాబు, దయాకర్, జవహర్‌లాల్, జాను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం ద్వారా ఐదుగురికి ప్రాణదానం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి. శ్రీనివాస్ రావు సోదరుడు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడిగా సేవలందించిన ఇ.వి. సతీష్ కుమార్ (56) బ్రెయిన్ హెమరేజ్ కారణంగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం బ్రెయిన్ డెడ్ స్థితిలో కన్నుమూశారు.సామాజిక, రాజకీయ రంగాలలో చురుకుగా పనిచేసిన ఆయన ప్రజలకు చేరువైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన అకస్మాత్తు మరణం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తీరని లోటుగా మిగిలింది.ఈ విషాద సమయంలోనూ కుటుంబ సభ్యులు అసాధారణ ధైర్యంతో ముందుకు వచ్చి, ఆయన అవయవాలను దానం చేయాలని నిర్ణయించారు. ఈ మహోన్నత నిర్ణయం ద్వారా ఐదుగురికి కొత్త జీవితం లభించనుందని, సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ చర్యను పలువురు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనన తీమణి ఇ.వి. అనురాధ, కుమారుడు ఇ.వి. అమయ్ రాణా మాట్లాడుతూ, ఆయన అవయవ దానం ద్వారా ఇతరులకు జీవం దక్కడం తమకు ఓదార్పునిచ్చిందని, ఆయన సేవా భావం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ ప్రారంభం

**ప్రజాపక్షం/ములుగుః** యాసంగి(రబీ) 2025....26 సీజన్ కలెక్టరేట్‌లోని సివిల్ సప్లయి కార్యాలయంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రారంభించారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు 9347416178 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి(రబీ) 2025...26 సీజన్ ప్రారంభమైన సందర్భంగా ములుగు జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సులభతరం చేసేందుకు, రైతులకు, ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా సివిల్ సప్లయ్ కార్యాలయంలోని ప్రతేయక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం, రవాణా, మద్దతు ధర ఇతర సాంకేతిక ఇబ్బందులు తలెత్తినప్పుడు రైతులకు కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందని, సమస్యల ఫిర్యాదుల కోసం 9347416178 నంబర్‌ను సంప్రదించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సివిల్ సప్లయి డిఎం కృష్ణవేణి, డిప్యూటీ తహసీల్దారు విజయ్ కుమార్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/నర్సింహులపేటః** నర్సింహులపేట మండల కేంద్రంలో నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ అధికారులు తెలిపారు.మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ వెనుకల గల ఖాళీ స్థలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరుగుతుందని మక్క రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి రైతులు పండించిన మొక్కజొన్నలు తరలించి మద్దతు ధరను పొందాలని తెలియజేశారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఉత్సవ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్

**ప్రజాపక్షం/కమలాపూర్‌:** యువజన విభాగం, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్, కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ కమిటి ఎన్నిక కమలాపూర్ మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా కమలాపూర్ గ్రామ పంచాయతి ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ కమిటి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వైస్ చైర్మన్ గా శనిగరపు వంశీ, కోశాధికారిగా కొయ్యడ అక్షయ్, గౌరవ సలహాదారులుగా మాజీ ఎంపిపి మాట్ల రమేష్, 13వ వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్ బాబు, పోలీస్ కానిస్టేబుల్ పుల్ల శంకర్, 16వ వార్డు సభ్యులు పుల్ల అయిలయ్య, కమిటి సభ్యులుగా పుల్ల రాజు, మాట్ల కళ్యాణ్, ఓస్కుల పవన్ కళ్యాణ్, పుల్ల శ్రీకాంత్, జన్ను బిక్షపతి, మాట్ల మహేశ్వర్, గిన్నారపు సుధీర్ లు ఎన్నికయ్యారు.. ఈ కార్యక్రమంలో నవీన్, పుల్ల పున్నం చందర్, మాట్ల శ్రీధర్, అశోక్, శనిగరపు పవన్, సునీల్, పులి వెంకట రమణ, కొలుగురి హరీష్, ఒబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఆరోగ్యం సహకరిస్తలేదన్న మనస్థాపంతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని కట్కూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొడ్డు బాల నరసయ్య (48) గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన ఆయన గురువారం ఉదయం తాను చనిపోతా అంటూనే గడ్డిమందు తాగాడు. పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జనగామ ఏరియా దవాఖానాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## అశ్వరావుపల్లిలో సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన చేసిన : కలెక్టర్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని అశ్వరావుపల్లి గ్రామ పరిధిలో పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తికి ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్‌కు సంబంధించిన స్థలాన్ని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశంలో ఉన్న చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సోలార్ పవర్ ప్లాంట్ పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ఆర్డీవో గోపిరాం, డీఆర్డీఏ పీడీ వసంత, రెడ్కో అధికారులు, వెండర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల ఆగ్రహం

### పోస్టాఫీస్ వద్ద ధర్నా

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌లో పెన్షన్‌దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన గుండ్రపల్లి సహా పలు గ్రామాల ఆసరా, వితంతు, వికలాంగ పెన్షన్ లబ్ధిదారులు పోస్టాఫీస్ ఆవరణలో ధర్నాకు దిగారు. పోస్ట్ మేనేజర్ రత్నమాల ప్రతినెల పెన్షన్‌ల పంపిణీలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ, లబ్ధిదారులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని వారు ఆరోపించారు. సర్వర్ డౌన్ పేరుతో తరచూ పనులను వాయిదా వేస్తూ పండుటాకులను ఉదయం నుండి సాయంత్రం వరకు నిరీక్షణ చేయిస్తున్నారని గంటల తరబడి వేచి చూపిస్తున్నారని వృద్ధులు, వికలాంగులు వాపోయారు. అవసరమైన సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.పెన్షన్ కోసం వచ్చిన తమను అవమానకరంగా మాట్లాడుతున్నారని, ఇది సహించరాని విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పోస్ట్ మేనేజర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ చైర్మన్‌గా: మనోజ్ రావు

### ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నమనేని మనోజ్ రావు




ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నమనేని మనోజ్ రావు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఏఐ), వరంగల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.ఇంతకుముందు ఆయన వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీగా సేవలందిస్తూ, కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం కోసం కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వం, సేవలను గుర్తించి సభ్యులు ఆయనను చైర్మన్‌గా ఎన్నుకున్నారు.మనోజ్ రావు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బిఏఐ) ఉపాధ్యక్షులు వేముల సత్యమూర్తికి, తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. మనోజ్ రావు శ్రీ లక్ష్మీ మెటల్స్ అండ్ బిల్డర్స్ సంస్థకు మేనేజింగ్ పార్ట్నర్‌గా వ్యవహరిస్తున్నారు. పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో జన్మించిన ఆయనకు నిర్మాణ రంగంలో 22 సంవత్సరాల అనుభవం ఉంది. ఈ విస్తృత అనుభవంతో ఆయన అనేక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి, రంగంలో విశ్వసనీయతను సంపాదించారు.మనోజ్ రావు కృషి, నాయకత్వం, సామాజిక బాధ్యతతో వరంగల్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు, సంఘ సభ్యులు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్



**ప్రజాపక్షం/కాజీపేట :** హన్మకొండ జిల్లా కాజీపేట మండలం పరిధిలోని 'మా' గార్డెన్స్ నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44, 45, 46, 64 డివిజన్లకు చెందిన 80 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.80,09,280 (ఎనభై లక్షల 9 వేల 280 రూపాయలు) విలువైన చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 18 మందికి రూ.4,30,000 (నాలుగు లక్షల 30 వేల రూపాయలు) విలువైన చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తోందని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని, రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.మహిళ ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎవరికీ ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకులను హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను పూర్తిగా పారదర్శకంగా అందజేస్తామని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్‌తో పనుల్లో పారదర్శకత: ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



**ప్రజాపక్షం/పరకాల :** అంగన్వాడీ లో పనిచేస్తున్న టీచర్లకు స్మార్ట్ ఫోన్ అందించి వారి ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన సేవలు అందించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని అంగన్వాడీ టీచర్లతో పాటు పరకాల మండలం ఆత్మకూరు దామెర, నడి కూడ మండలాలలోని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌లను ఆయన అందించారు. గురువారం పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ లన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. బాలింతలు గర్భిణీ స్త్రీలు ఆరు సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు పరకాల ప్రాజెక్టు పరిధిలో 165 మంది అంగన్వాడీ టీచర్లు ఉండగా అందరికీ ఆయన స్మార్ట్‌ఫోన్లను అందించారు. ఐసిడిఎస్ పథకం ద్వారా తెలంగాణలోని గ్రామీణ పేదలకు పౌష్టిక కరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్లు ఆయన ద్వారా పేదరికంలో ఉన్న నిరుపేదలకు గుడ్లు నాణ్యమైన ఆహార పదార్థాలను ఇంటింటికి అందించడం జరుగుతుందన్నారు.

## దామెర చెరువు బండ్ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ



**ప్రజాపక్షం/పరకాల :** పరకాల పట్టణంలోని దామెర చెరువు కట్ట మరమ్మతు పనులకు అత్యధిక ప్రాముఖ్యతను ఇస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని దామెర చెరువు బండ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. మూడు కోట్ల పద్నాలుగు లక్షలతో బండ్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు ఆహ్లాదపరితమైన వాతావరణం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గత పాలకులు దామెర చెరువు బండ్ నిర్మాణం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని ఆయన విమర్శించారు. నిధులు తెచ్చినప్పటికీ వాటిని ఉపయోగించడంలో మాజీ ఎమ్మెల్యే నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని ఆయన మండిపడ్డారు. పరకాల ప్రజలకు వినోదాన్ని ఆహ్లాదాన్ని అందించడానికి దామెర చెరువుకు ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకువచ్చి కొద్ది రోజుల్లోనే ఆ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపక్షం కథనానికి స్పందన



**ప్రజాపక్షం/కాటారం:** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయితీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో వివిధ రకాల ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలో ఈ నెల 7వ తేదీ మంగళవారం "అక్రమ నిర్మాణాలకు వేదిక కొత్తపల్లి" శీర్షికతో ప్రజాపక్షంలో కథనం ప్రచురితమైంది.దీంతో పంచాయితీ అధికారులు స్పందించి గురువారం అక్రమ నిర్మాణాలు నిలిపివేసారు.అనంతరం పనులు నిర్వహిస్తున్న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.దీంతో గ్రామ ప్రజల్లో హర్షం వ్యక్తమౌతుంది.

## ఆదర్శనగర్ కాలనీలో చెట్ల తొలగింపు ప్రత్యేక డ్రైవ్



**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలోని ఆదర్శ్ నగర్ కాలనీలో అనవసరపు ముళ్ల చెట్లు,తుమ్మ చెట్లు తొలగింపునకు సర్పంచ్ పంతకాని సడవలి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.అనంతరం కాలనీలోనిడ్రైనేజీలను శుభ్రపర్చడంతో పాటు రోడ్లకిరువైపుల పెరిగిన చెట్లను తొలగించారు.ఈ కార్యక్రమం ద్వారా కలనీలో పరిశుభ్రతను మెరుగుపర్చడం,ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య,ఉప సర్పంచ్ కొంబగొర్ల బానయ్య,వార్డు సభ్యుడు కొండా రాము,కాలనీ వాసులు ఆత్మకూరి కుమార్ యాదవ్,పెండ్యాల శ్రీనివాస్,పెనుగొండ బాబవు,బొడ్డు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేత



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండల కేంద్రంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ఏర్ల వెంకన్న గురువారం 10,516 రూపాయలు ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులకు అందజేశారు. ముదిరాజ్ కుల అభివృద్ధి కోసం మత్స్యకారుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వెంకన్న తెలిపారు. ముదిరాజ్ బంధువులు మత్స్యకారుల ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని కులం ఐక్యతగా ఉంటే బలం చేకురుతుందని మనమంతా కలిసికట్టుగా ఉండి ప్రభుత్వ పథకాల ను పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు సురేష్, మత్స్యశాఖ చైర్మన్ అలవాల ఐలయ్య, మాజీ సర్పంచ్ సొదా యాదగిరి యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బుల్లెట్ ఓదెలు, ములుగు మాజీ ఎంపీపీ దోలు రమేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు అఖిల్ హైమద్, ముదిరాజ్ సంఘం కుల పెద్ద మనుషులు నూనె నరేష్ రెడ్డి, శంకర్, సొప్పరి సారయ్య, పోలు సుధాకర్ రెడ్డి,పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రయాణప్రాంగణంలో గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్, వార్డు సభ్యులు మహేష్, సంతోష్, ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### వాజేడు ఎస్సై జక్కుల సతీష్

**ప్రజాపక్షం/వాజేడు:**పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని వాజేడు ఎస్సై జక్కుల సతీష్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని మండపాక గ్రామ శివారులో గురువారం అక్రమంగా పశువులను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ సతీష్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా,నాలుగు బొలెరో వాహనాలలో గుర్తుతెలియని వ్యక్తులు తరలిస్తున్నారని సమాచారం మేరకు అట్టి వాహనాలను ఆపి తనిఖీ చేయగా వాహనంలో దాదాపు 32 పశువులను నిర్బంధించి రవాణా చేస్తుండడంతో పోలీసులు వెంటనే అట్టి వ్యక్తులను అరెస్టు చేశారు. ఆ నలుగురు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. అనంతరం పశువులను భూపాలపల్లి జిల్లా రాంపూర్ గ్రామంలోని గోశాలకు సురక్షకతంగా తరలించారు. ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ఎవరైనా పశువులు నిర్బంధించే అక్రమ అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్‌కుమార్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యపకుడు వేముల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మానసిక ఆ రోగ్యం, సవాళ్లు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ మనిషి జీవితంలో ఎన్నో సవాళ్లు సమస్యలతో నిండి ఉంటుందని జీవితం పూలపాన్పు కాదని తెలివితేటలు,సామర్థ్యంతో ముందుకు సాగాలని అన్నారు.ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని అన్నారు. అలాగేశారీరక వ్యాయామం, న్యా యబద్ధమైన జీవనం, సామాజిక స్పృహ, ఇతరులతో పోల్చుకోవడం తగ్గిచుకోవాలని పగప్రతీకారాలు ద్వేషం వంటి భావాలకు దూరం గాఉండాలని అన్నారు.మంచి సామాజిక సం బంధాలు, సరైన ని ద్ర,విశ్రాంతి,జీవన నాణ్యత, కృతజ్ఞతా భావం,సమతుల్య జీవన శైలి అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమౌతుందని అన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని మానసిక ఆరోగ్య జీవితానిక శారీరక శ్రమ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర

### ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు




**ప్రజాపక్షం/ వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పు సరైనది కాదని, ప్రభుత్వ హామీలతో కళాశాలలో విద్యార్థులను చేర్చుకున్నారని, ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులు గురిచేయడం సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ల శరత్ అన్నారు. వరంగల్ ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోమని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం సరైనది కాదని, పేద విద్యార్థుల చదువులకు హైకోర్టు తీర్పు గొడ్డలి పెట్టు లాంటిదని తక్షణమే హైకోర్టు తీర్పును పున:సమిక్ష చేసుకోవాలన్నారు. ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులు నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్నారని ప్రధానంగా ఫీజు రియంబర్స్‌మెంట్ పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 15 పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తక్షణమే హైకోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్ష చేసుకోవాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలని ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ, అభిరామ్, కార్తీక్, నిఖిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, జిల్లా అధికార ప్రతినిధిగా యానయ్య



**ప్రజాపక్షం/మంగపేట :**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా అయ్యోరి యాణయ్య ను రెండవ సారి నియామకం చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంగపేట మండలంలోని తక్కెళ్ళగూడెం గ్రామానికి చెందిన అయ్యోరి యానయ్యను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించింది పార్టీ ఆదేశాల మేరకు పనిచేయడంతో ఆర్నిశలు పనిచేస్తూ పార్టీ కోసం కష్టపడుతున్న పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పనిచేసిన వారికి పార్టీ గుర్తింపునిస్తుందని తానే నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసిన కార్యకర్తలందరికీ కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుందని అన్నారు. తనను నమ్మి కాంగ్రెస్ పార్టీ రెండవసారి అదే జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యత ఇచ్చినందుకు తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క కి జిల్లా అధ్యక్షులు అశోక్ కి యువజన నాయకుడు కుంజా సూర్య కి అలాగే తన నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు పార్టీ కార్యకర్తలకు పేరు పేరున కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా రాంజీ గోండ్ వర్ధంతి



**ప్రజాపక్షం/మంగపేట :**మండలంలో ఆదివాసి మొదటి తరం పోరాట యోధుడు మర్సుకోల రాంజీ గోండ్ వర్ధంతి ఏప్రిల్ 9న మంగపేట మండలంలో 166 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ, ఆదివాసి పోరాట యోధులను వీరులను స్మరించుకుంటూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆదివాసి గూడెంలో గ్రామంలో ఉత్సవాలుగా జరుపుకోవాలని కోరుతూ, బ్రిటీష్ నైజాంలకు వ్యతిరేకంగా రాంజీ గోండ్ పోరాటాలు చేశారని ఆయనతో పాటు వేయి మంది ని మర్రి చెట్టుకు ఉరి తీసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అయిన వర్ధంతి కార్యక్రమం చేయాలని డిమాండ్ చేస్తూ ఇలాంటి ఆదివాసి పోరాట యోధులు ఎంతో మంది పోరాటల ఫలితమే మనకు ఈ హక్కులు చట్టాలు రిజర్వేషన్ స్వేచ్ఛ అనుభవిస్తూనం కాబట్టి ప్రతి ఒక్కరు ఆదివాసి పోరాట యోధులను స్మరించుకుంటూ వాళ్ల స్ఫూర్తి తోటి పనిచేసి ఆదివాసుల హక్కులు చట్టాలు అస్తిత్వాన్ని మనగడను కాపాడాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, ఈసం రాజు, ఆక తిరుమలరావు, పున్నెం రాములు, చాద హరిబాబు, తాటి సునీల్, మన్య సీమ పరిరక్షణ సమితి మహిళ జిల్లా నాయకులు తోలేం సౌమ్య, ఇరప అరుణ, చుంచు వెంకటరమణ, జబ్బ నరేష్, కొమరం రవి, పూనెం నరసింహారావు, మేకల సమ్మయ్య, పాల్గొన్నారు.

## మండలంలో 1.95 కోట్లతో అభివృద్ధి పనులు

### రాష్ట్ర పంచాయితీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



**ప్రజాపక్షం/మంగపేట :**తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో మండలంలోని పలు గ్రామాలలో స్పెషల్ గ్రాంట్ కింది అభివృద్ధి పనులకు రూ.1.95 కొట్ల నిధులు మంజూరీ అయినట్టు రాష్ట్ర పంచాయితీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో సీఆర్ఆర్ నిధులకింద మండలంలో సుమారు 5 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. అదే విధంగా రెండవ విడతగా గురువారం 1.95 రూపాయల కోట్లతో మరిన్ని సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాని మంత్రి సీతక్క నిధులను మంజూరు చేసినట్టు తెలిపారు మండలంలోని బుచ్చంపేటకు రూ 35 లక్షలు చెరుపల్లికి 45 లక్షలు, తిమ్మంపేటకు 70 లక్షలు కొత్త మల్లూరుకు 15 లక్షలు అక్కినపల్లి మల్లారానికి 30 లక్షలు మొత్తం 1 కోటి తొంబై అయిదు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కకు ప్రభుత్వ పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వాల 10 సంవత్సరాల కాలంలో ఒక్క గ్రామంలో సీసీ రోడ్లు పోసిన దాఖలాలు లేవని ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన అనంతరం అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతున్నాయని తెలిపారు.

## బాధిత కుటుంబంను పరామర్శించిన

### నాగ రమేష్

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామలో బిఆర్ఎస్ పార్టీ మండలం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కుదురుపాక చిట్టీ బాబు కుమారుడు జస్వంత్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ అయి తలకు తీవ్రమైన గాయాలు తగలాగా విషయం తెలుసు కున్న శ్రీరామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ వారి ఇంటికి వెళ్లి అబ్బాయి ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో మల్లూరు గ్రామ అధ్యక్షులు సోయం ఈశ్వర్, మల్లూరు టెంపుల్ మాజీ చైర్మన్ ముకుందం సంతోష్, నవీన్, గోపి, శ్యాం ప్రసాద్, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసి పిలుపు మేరకు తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత రెండు రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం (కన్నెపల్లి) టిజి జెన్కో పంప్ హౌస్ ఎదుట గురువారం కాటారం, కాళేశ్వరం జెన్కో ఆర్టిజన్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు. అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.

## జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా: చెన్నం ఎల్లయ్య

**ప్రజాపక్ష/వాజేడు:**
కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వాజేడు మండలం నుంచి చెన్నం ఎల్లయ్యను ఎంపిక చేస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి, ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపిక చేయడానికి సహాయం, సహకారాలు అందించిన వారికి చెన్నం ఎల్లయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. సహాయ సహకారాలు అందించిన వారిలో మంత్రి సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, యువ నాయకుడు కళ్యాణ్ ఉన్నారు.ఈ ఎంపిక పార్టీలో చెన్నం ఎల్లయ్య పాత్రను మరింత బలోపేతం చేస్తుందని, వాజేడు మండలంలో కాంగ్రెస్ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

### రిమాండ్ కు తరలింపు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కారల్ మార్క్స్ కాలనీలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో ఇద్దరి నిందితురులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన భూపాలపల్లి నరేష్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో 23 మార్చిలో జరిగిన దొంగతనం కేసులో వేములవాడ మండలం సంకేపల్లి కి చెందిన జింక నాగరాజు, ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన బొబ్బిలి సదయ్యలను గుర్తించి, వారి వద్ద నుండి దొంగలించిన బంగారు ఆభరణాలను స్వాధీనపర్చుకోవడం జరిగిందని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, రాబోయే వేసవికాలం సెలవుల నిమిత్తం ఊర్లకు వెళ్లే వారు తమ విలువైన బంగారు ఆభరణాలను తమతో తీసుకువెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం చేయాలని, ఊర్లోకి వెళ్లే ముందు పోలీస్ స్టేషన్‌నకు సమాచారం ఇవ్వగలరుని సీఐ డి. నరేష్ కుమార్ తెలిపారు.

## ఈనెల 10న మెగా రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/జనగామ :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏప్రిల్ 10న మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లిఖార్జున రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా అధికారులు, అన్ని శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో అందరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:**వామపక్ష పార్టీలు ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆ స్థానంలోనే విబిరాంజి పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయానికి గురి చేస్తుందని వెంటనే ఈ పథకాన్ని రద్దు చేసి ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ పటిష్టంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నిర్మల గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట నరసింహారెడ్డి, సత్తిరెడ్డి, పరుశరాములు, పూలమ్మ, సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిపై ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి అధికారులు గురువారం స్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు ఈ పరిశీలన చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ మాట్లాడుతూ త్వరలోనే పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. కొడకండ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో కృషి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహశిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

### కంచనపల్లి సర్పంచ్ అబ్రహం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల రఘునాథపల్లి తహశిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ రెడ్డిని గురువారం కంచనపల్లి గ్రామ సర్పంచ్ అబ్రహం, జనగామ మార్కెట్ డైరక్టర పర్శ సిద్దేశ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోనె రవీందర్, ఈశ్వరయ్య, రాజేందర్, ప్రవీణ్, జార్జ్, వార్డు సభ్యులు కొమురయ్య, పాల్గొన్నారు.

## రైతులందరు ఐకెపి కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలి


### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ :** రైతులందరు ఐకేపీ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలని, ధాన్యం అమ్మకాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే తప్ప ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం జనగామ మండలంలోని పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్లపహాడ్, అడవికేశవాపూర్ గ్రామాలలో ఐకేపీ ధాన్యం సేకరణ కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్ల పహాడ్, అడవి కేశవాపూర్ ప్రాంత రైతులందరు ఈ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. మిల్లర్లు ఇబ్బంది పెడితే ఖచ్చితంగా వారితో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. చెల్లింపులు ఆలస్యమైతే అధికారులతో చర్చించి త్వరగా రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది.

## అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహణపై సీఎస్, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, డీసీపీలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, ఆర్డీవో శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ :** సైబర్ మోసగాళ్ల చేతిలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మోసపోవడం జరిగింది. ఎమ్మెల్యే పల్లా నుంచి వికసిత్ భారత్ పథకం పేరుతో నమ్మబలికిన నిందితుడు అర్హుల జాబితాను పంపిస్తే రూ.10లక్షల రుణాలు అంటూ నమ్మించి ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున లక్ష ప్రాసిసిగ్ ఫీజును ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్ పే ద్వారా డబ్బులను పంపించడం జరిగింది. అతను మళ్లీ డబ్బులు అడుగడంతో మోసపోయానని గ్రహించిన ఎమ్మెల్యే పల్లా వెంటనే జూబ్లి హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసిన పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలోని అక్కరాజుపల్లి, సోలిపురం, అంకుశాపూర్ గ్రామాలలో ఐకేపీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నల్లనాగుల శ్వేతతో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం అందించే సరైన గిట్టుబాటు ధర పొందాలన్నారు. రైతు సమస్యలను ఎప్పటికపుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, గ్రామాల అభివృద్ధికి ప్రజలందరు ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు, ఎంఆర్‌వో మోసిన్ ముస్తాబా, ఇంచార్జి ఎండీడీవో దేవేందర్ రెడ్డి, నాయకులు జగన్మోహన్, పంచాయితి కార్యదర్శులు, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన పథకాన్ని అమలు చేయాలి

**ప్రజాపక్షం/జనగామ :** ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన (పీఎండీడీకేవై) పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో పీఎండీడీకేవై పథక అమలుపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పీఎండీడీకేవై పథకం అమలులో జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలబెట్టేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయాధికారి అంబికా సోని, ఉద్యానశాఖ అధికారి రవి కాంత్, ఇతర అధికారులు మురళీధర్, రాణా ప్రతాప్, రామకృష్ణ, కోదండరాములు, వసంత, మూర్తి, తదితరులు ఆదేశించారు. . ఈ సమావేశంలో వ్యవసాయాధికారి అంబికా సోని, ఉద్యానశాఖ అధికారి రవి కాంత్, ఇతర అధికారులు మురళీధర్, రాణా ప్రతాప్, రామకృష్ణ, కోదండరాములు, వసంత, మూర్తి, పాల్గొన్నారు.

## ఈనెల 10న పాలకుర్తి సీహెచ్‌సీలో ఆయుశ్ వైద్య శిబిరం

**ప్రజాపక్షం/జనగామ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 10న కలెక్టరేట్ ఆవరణలో జరగాల్సిన మెగా ఆయుష్ వైద్య శిబిరం పాలకుర్తి సీహెచ్‌సీకి మార్చటం జరిగిందని జిల్లా ఆయుష్ అధికారిణి డా. మమత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున పాలకుర్తి ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జనగామ :** మహనీయుల జయంతి ఉత్సవాల గోడపత్రికలను జనగామ మండల ఇంచార్జిలు జేరిపోతుల కుమార్, గువ్వల రవి, ఉత్సవ కమిటీ బాధ్యులు బక్క మారయ్య, ఉమేష్, నిర్మల భాస్కర్ ఆధ్వర్యంలో సర్పంచ్ రేఖ రాజు, సంకటి రమేష్, కిషన్, కొండల్‌రెడ్డిలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టర్, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీడికల్ దేవస్థానం హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/లింగాలఘుణపురం:**మండలంలోని జీడికల్ గ్రామంలోనిగల జీడి కంటి శ్రీ వీరాచల రామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాలయ అధికారి వంశీ ఆధ్వర్యంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడింది. దేవస్థాన హుండీ ఆదాయము, 1,65,007 రూపాయలు వచ్చినట్లు ఈవో వంశీ తెలిపారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలో, పరిశీలన అధికారి ఈవో చలపతి, దేవాలయ సిబ్బంది, భరత్, మల్లేశం, శంకర్, సందీప్, దేవాలయ చైర్మన్ మూర్తి, డైరెక్టర్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జఫర్‌గడ్‌కు చెందిన గీత కార్మికుడు మెరుగు సంపత్ (40) తాటిచెట్టుపై నుండి జారి పడగా తీవ్ర గాయాలయ్యాయి. వృత్తిలో భాగంగా సంపత్ బుధవారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి పోగా అతని కుడి కాలి తుంటి భాగం విరిగినట్లు, ఇతర శరీర భాగాలలో దెబ్బలు తగిలాయని కుటుంబీకులు తెలిపారు. చికిత్స నిమిత్తం సంపత్‌ను హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ యజమాని గీత కార్మికుడు ఆసుపత్రిపాలు కావడంతో ఆ పేద కుటుంబ జీవనం దయనీయంగా మారింది. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించి కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని కల్లుగీత కార్మిక, గౌడ సంఘం ప్రతినిధులు కోరారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని మార్కెట్‌లో సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు కొనసాగుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ లావుడియ మంజుల భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గూడూరు గ్రామంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదనే ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని ఇప్పటికే మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం మద్దతు ధర రూ. పాలకుర్తి మార్కెట్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తామన్నారు.

## టియుడబ్ల్యూజె(ఐజెయు) ఉగాది డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** టియుడబ్ల్యూజె(ఐజెయు) వరంగల్ జిల్లా శాఖ రూపొందించిన ఉగాది డైరీని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన ఛాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గా ప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, వరంగల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కందుల శ్రీధర్, కూర్ల వెంకటేశ్వర్లు మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్, రాజు, నితీష్ కుమార్‌లు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** పశుపోషకులు విధిగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ వీరగోని శృతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులు అధిక జ్వరంతో బాధపడుతాయని, కాళి గిట్టలలో, నోటిలో పుండ్లు ఏర్పడి రోగనిరోధక శక్తి తగ్గుతుందని అన్నారు. కాబట్టి రైతులు అందరూ తప్పనిసరి తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తు టీకా వేయించాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ వెంకటయ్య, విఎ గణేష్, గోపాలమిత్ర రమేష్, రైతులు, పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువతీ మృతి



**ప్రజాపక్షం/రాయపర్తి:** అనుమానస్పద స్థితిలో యువతీ మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు సమాచారం. యువతీ మృతికి తండాకు చెందిన ఓ యువకుడు కారణమని యువతీ బంధువులు ఆరోపిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మిర్చి క్వింటాకు 25వేల రూ. మద్దతు ధర ప్రకటించాలి



**ప్రజాపక్షం/వరంగల్ :** మార్కెట్‌లో రైతులు సరుకులను అమ్మే సందర్భంలో నిర్ణయించే జెండా పాటను సరుకులన్నింటికీ అమలు చేసి దోపిడిని నివారించాలని, మిర్చికి క్వింటాకు 25వేల రూపాయల కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను సందర్శించి పంటల క్రయవిక్రయాలను, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ లక్ష్మ ణుడు, డిఎంఓ సురేఖ, మార్కెట్ కార్యదర్శి మల్లేశంలకు మెమోరాండం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే మార్కెట్‌లో సరైన ధర రాక తీవ్రంగా నష్టపోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులు తీసుకువచ్చిన మిర్చి పంటకు జెండా పాట పేరుతో కేవలం కొద్ది మంది రైతుల సరుకులకే అమలు చేసి మెజారిటీ రైతాంగానికి జెండా పాట కంటే అధిక వ్యత్యాసంతో కొనుగోలు చేస్తూ రైతులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి కొనుగోళ్లకు ఎలాంటి ప్రమాణాలు లేకపోవడంతో వ్యాపారులు ఖరీదుదారులు తమ ఇష్టానుసారంగా ధరలను నిర్ణయిస్తున్నారన్నారు. అందుకని కనీసం జెండా పాటనైనా కొద్దిపాటి వ్యత్యాసంతో రైతులందరికీ సరుకులకు అమలు చేసి న్యాయం చేయాలని, అలాగే మిర్చికి కనీస మద్దతు ధర కింటాకు 25 వేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మాతః కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, ఏఐసిటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్, రైతు సంఘం నాయకులు మంద రవి, కర్ర రాజిరెడ్డి, ఐతం నగేష్, మొగిలి, శ్రీనివాస రావు, పరిమళ గోవర్ధన్, రాజు, సోమిడి రవి, పేరబోయిన ఐలోని, నర్సయ్య, ప్రభాకర్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలలు పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యగా ఉండాలని అంగన్వాడీ టీచర్ నల్లా భారతి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శోభలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట4 అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి నుండి 23వరకు జరిగే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంలో అందరూ ఆనందంగా ఉంటారని, పిల్లలకు భర్తకు పౌష్టికాహారం అందించి తల్లి మాత్రం తన ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టడం లేదని దీనివల్ల అనేక రకాల వ్యాధులు స్త్రీలకు వస్తున్నాయని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణీగా నమోదైనప్పటినుండి అంగన్వాడీ కేంద్రంలో ఒక పూట భోజనము, 200గ్రాముల పాలు, గుడ్డు అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేసి పాలు త్రాగి వెళ్లాలని కోరారు. గర్భిణీ స్త్రీ డెలివరీ అయిన వెంటనే గంటలోపు వచ్చే ముర్రుపాలు పుట్టిన పిల్లలకు అందించాలన్నారు. ఆరు నెలల వరకు బిడ్డకు ఎలాంటి ఆహారం ఇవ్వరాదని, ఆరు నెలల నుండి అనుబంధ ఆహారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ ఎండి గౌసియా, ఆయా సునీత, పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ, తల్లులు మౌనిక, ప్రవళిక, నాగజ్యోతి, అనూష, సాజియా, జ్యోతి, మానస, దివ్య, రాధిక, వైష్ణవి, శ్రావణి, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో మంటలు రేపుతున్న అసంతృప్తి

### "కార్యకర్తలే బలం, గుర్తింపు ఎక్కడ?"

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్ర సమితి నుండి భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందిన తర్వాత కూడా క్షేత్రస్థాయి కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదన్న భావన పార్టీ అంతర్గతంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది. గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కోసం కష్టపడిన వారిని పట్టించుకోవడం లేదని నేతలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నాటి నుండి కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులు ప్రస్తుతం పక్కన పెడుతున్నారన్న అభిప్రాయం బలపడుతుంది. ముఖ్యంగా కీలక నిర్ణయాలు కొద్దిమంది అగ్రనేతల చుట్టు తిరుగుతున్నాయని, క్షేత్రస్థాయి అభిప్రాయాలకు విలువ లేకుండా పోతుందని మండల, జిల్లా నాయకులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు**

కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామరావు, సీనియర్ నాయకుడు హరీష్ రావుల చుట్టు పార్టీ వ్యవహారాలు కేంద్రీకృతమవుతున్నాయని, ఈ పరిస్థితి మారకపోతే కింది స్థాయి కేడర్‌లో నిరుత్సాహం పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలలో కష్టపడి పని చేసిన వారికి సరైన గుర్తింపు, పదవులు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతుంది. పార్టీ కోసం కష్టపడేది కార్యకర్తలు..కానీ గుర్తింపు మాత్రం కొద్దిమందికే అన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర నాయకత్వం స్పందించి, గ్రామ, మండల, జిల్లా స్థాయి కార్యకర్తలకు ప్రాధాన్యం కల్పిస్తూ బాధ్యతలు అప్పగించాలని నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పార్టీ బలహీనపడే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు

**ప్రజాపక్షం/కమలాపూర్:** సిఎం రేవంత్ రెడ్డి పేదవారికి ఇల్లు నిర్మించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని, అందులో భాగంగానే ఉప్పల్ గ్రామంలో అర్హులైన వారికి ఇల్లు నిర్మాణం చేసుకునేందుకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సహకారంతో తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ మేజర్ గ్రామ సర్పంచ్ మొండెద్దుల రమ నాగరాజు అన్నారు. గ్రామానికి చెందిన 5గురి లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను గ్రామపంచాయతి పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామపంచాయతి కార్యదర్శి బైరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేడిపల్లి సిద్దార్థ, వార్డు సభ్యులు మోతె రాజేష్, సముద్రాల సదయ్య, వెంగల ప్రియాంక రవీందర్, ఎర్రబెల్లి రజిత శ్రీధర్ రావు, పసునూటి చంద్రమౌళి, మొండెద్దుల సంపత్ హాజరయ్యారు.



## పేద కుటుంబాలకు పెళ్ళికి సహాయం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ తూర్పు నియోజకవర్గం, 33వ డివిజన్, శాంతినగర్ ప్రాంతానికి చెందిన వారికి ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలలో జరుగుతున్న వివాహానికి కొండా వీరాభిమాని, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోడం శివకృష్ణ సహాయం అందించి మానవతా విలువలను చాటి చెప్పారు. పెళ్ళి నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోగడ్డ సుజాత సుదర్శన్, శెట్టి పార్వతి రవి కుటుంబాలకు 50 కెజిల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి ఆదర్శంగా నిలిచారు. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు కోడం శివకృష్ణను శాలువాతో సన్మానించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికుల మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కొమ్మరాజుల సందీప్, శ్రీనివాస్, చందు, దయాసింగ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/వరంగల్ :** ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ సెంట్రల్ జైలు, నర్సంపేట లోని సబ్ జైలులలో హెల్త్ మెగా క్యాంప్‌ను గురువారం కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశాలతోనిర్వహించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జైల్లో ఖైదీలు, సిబ్బంది వివిధ ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు, చికిత్సలు స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. సాధారణంగా సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు వ్యాప్తి చెంది అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పౌష్టిక ఆహారము, జీవన శైలిలో మార్పులు తీసుకోవాలని కోరారు. మానసిక ఒత్తిడి శారీరక శ్రమ లేకపోవడం కూడా వ్యాధులు రావడానికి కారణమవుతాయన్నారు. ప్రతి వ్యక్తి తన దైనందిత జీవితములో కొంత సమయాన్ని శారీరక మానసిక ఆరోగ్యం కొరకు సమయం కేటాయించి యోగ ధ్యానం, ఎక్సర్సైజులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సెంటర్ జైల్, నర్సంపేట సబ్ జైల్ సూపరింటెండెంట్, స్పెషలిస్ట్ వైద్యులు, జైలులోని ఖైదీలు, జైలు సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు

## ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌లో ఉచిత శిక్షణ




**ప్రజాపక్షం/నెక్కొండ:** నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు కల్పించే దిశగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణకు వరంగల్, ము లుగు, భూపాలపల్లి తదితర జిల్లాలకు చెందిన యువకులు అర్హులని నిర్వాహకులు తెలిపారు. మొత్తం 45రోజుల పాటు శిక్షణ కొనసాగి ంచబడుతుందని, ఇందులో సిద్ధాంతంతో పాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజనం, వసతి పూర్తిగా ఉచితంగా కల్పించబడుతుందని వెల్లడించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు పొందేందుకు అవసరమైన మార్గదర్శకత కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రతి రోజూ ఉదయం 10గంటల నుం డి సాయంత్రం 5గంటల మధ్య 9704056522, 9849307873 నంబర్లకు సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువత స్వయం ఉపాధి వైపు ముందడుగు వేస్తారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ‘బేటీ బచావో -బేటీ పడావో’ కింద కుట్టు యంత్రాల పంపిణీ

మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యం

టిజిఐసిసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లాలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరొక ముందడుగు పడింది. బేటీ బచావో – బేటీ పడావో పథకం కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కుట్టు యంత్రాల పంపిణీతో పాటు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఈ పథకం కింద గురువారం సంగారెడ్డి స్థానిక బాల సదనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషయన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు ఒంటరి మహిళలు వితంతువులు చదువు మధ్యలో మానేసిన వారు , ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి టిజిఐసిసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బేటీ బచావో– బేటీ పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ, బ్యూటీషీయన్ శిక్షణతో మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా సంక్షేమాధికారిణి లలితా కుమారి మహిళా శిశు సంక్షేమం శాఖ అమలు చేస్తున్న పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి సిడిపిఒ చంద్రకళ, డిసిపిఒ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని తోర్నల వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్ర వేత్త డా. జి. సంతోష్ సూచించారు. గురువారం మండల పరిధిలోని అలిరాజీపేట గ్రామంలో రైతు జనార్థన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో చిరుధాన్యాలు, విలువ ఆధారిత ఉత్పత్తులపై తోర్నల వ్యవసాయ పరిశోధన సంస్థ, భారతీయ చిరుధాన్యాల మరిశోధన సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ నీటి వసతితో పాటు అతితక్కువ పెట్టుబడితో పండే చిరుధాన్యాల సాగు ఎంతో లాభదాయకమని తెలిపారు. ఆర్థిక,ఆహార, ఆరోగ్యబద్రత నిచ్చే చిరుధాన్యాల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున వీటి సాగుపై దృష్టి సారించాలని తెలిపారు.

## భజన ఆశ్రమానికిభూదానం



**ప్రజాపక్షం/పాపన్నపేటః** పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో శ్రీ శివరామ దీక్షితుల భజన ఆశ్రమ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన ముగ్గురు దాతలు రెండు గుంటల భూమిని దానం చేసినట్లు భజన మండలి సభ్యులు డాక్టర్ అవుసుల నర్సింలు వెల్లడించారు. అదే గ్రామానికి చెందిన వడ్డేపల్లి జయరాం రెడ్డి తో పాటు బైండ్ల నారాయణ, అదృష్ణ సోదరులు భూదానం చేసినట్లు ఆయన తెలిపారు. కాగా ఆశ్రమ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన డాక రెడ్డి గారిమధుసూదన్ రెడ్డి తో పాటు స్థానికులు ఆర్థిక సాయం అందజేశారని, ఇందుకు సహకరించిన దాతలకు స్థానిక సర్పంచ్ అనిత నరేందర్ రెడ్డి, శివరామ దీక్షితుల శిష్యులతో పాటు భజన మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# దశాబ్దాల నిరీక్షణకు తెర...

రామాయంపేటలో మొదలైన రోడ్డు విస్తరణ పనులు



**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట మున్సిపాలిటిలోని ప్రదాన రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణ పనులకు నూతన పాలకవర్గ సభ్యులు గురువారం శ్రీకారం చుట్టారు. పట్టణ ప్రదాన రహదారి గుంతలమయంగా మారి అనేక మంది వాహనదారులు, పాదాచారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్న నేపథ్యంతో పాలకవర్గం ఈప్రాజెక్టను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో రహదారి విస్తరణ పనులు చేపడుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని నమ్మి ప్రజలు ఓట్లేసి గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు అధికారులతో సమన్వయం చేసుకుంటు రోడ్డు విస్తరణలో దుఖాణాలు, ఇల్లు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో సమస్యకు పరిష్కారం దొరికింది. కౌన్సిలర్ గజవాడ నాగరాజు అధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు రంగంలోకి దిగి విస్తరణ పనులను ప్రారంబించారు. ప్రధాన రహదారి విస్తరణ 40ఫీట్లు చేయాలని ప్రజల నుండి వస్తున్న డిమాండ్ మేరకు అడ్డుగా ఉన్న పాత కట్టడాలను తొలగించే కార్యక్రమం వేగంగా కొనసాగుతుంది. పాత పోలీస్‌స్టేషన్ భవనాన్ని సైతం తొలగిస్తున్నారు. ఈసందర్భంగా గజవాడ నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామన్నారు. ఎన్నో ఎళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణ పనులు ప్రారంబం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వెడల్పు పెరిగితే పట్టణ రూపురేఖలు మారడమే కాకుండా వ్యాపార కార్యక్రమాలు పుంజుకుంటాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్క రు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

ప్రిన్సిపల్ శ్రీదేవి




**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతయుతంగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పంచదార శ్రీదేవి విద్యార్థులకు సూచించారు. గురువారం హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాల 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవి ఏటాలో ఆడుగు పెడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సాంస్కృతిక సంకేతిక రంగాల్లో ఉన్నత స్థాయిలో ఎదిగెందుకు పోటి పడాలని అన్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజంలో దేశ అభివృద్ధికి భాగస్వాములుకావాలని అన్నారు. జీవితం ఆనేది ఒక ఛాలెంజ్‌గా తీసుకుని చదువుకోవాలని ఈ వయస్సులో చదువును నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం ఎన్నో కషల్లు పడవలసి వస్తుందనిఆ న్నారు.నేడు ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా పెరుగుతున్న ఆధునిక టెక్నాలజీతో విద్యర్థులు ముందుకుపోవాలని కొరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హుస్నాబాద్ ఎసిపి సదానందం, పాలిటెక్నిక్ సిద్ధపేట ప్రిన్సిపాల్ గోవర్ధన్ , సిహెచ్ మధుసుద్‌రెడ్డి, హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వాలప చేశారు. ఈ కార్యక్రమాంలో హెచ్‌వోడి శ్రీమతి ఇందు, గీతరాణి,చన్కేటేశ్, వహీద్, ఆర్జున్య్య, మహేశ్‌కుమార్, రాధిక, రవికిరన్, మోహన్‌నాయక్, స్వాతి, సతీష్, ప్రశాంత్, పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే జయంత్యోత్సవం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మహాత్మా జ్యోతిబా పూలే 200 వ జయంతి సందర్భంగా 12న ఉదయం 9.00 గంటలకు ఆర్ అండ్ బి కార్యాలయం పక్కన గల జ్యోతిబాపూలే విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని నటరాజ్ థియేటర్ పక్కన కల్వకుంట రోడ్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అదికారులు వివిధ కుల సంఘాల నాయకులు ,బడుగు, బలహీన వర్గాల నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## బస్టాండ్ అభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే సమక్షంలో ఆర్‌టిసి ఆర్‌ఎంకు వినతి



**ప్రజాపక్షం/రామాయంపేటః** పట్టణంలోని బస్టాండ్ అభివృద్ధికి నిదులు కేటాయించాలని కోరుతూ గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సమక్షంలో ఆర్‌టిసి ఆర్‌ఎంకు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు మెరుగుపరుచాలన్నారు. ప్రస్తుతం ఉన్న బస్టాండ్ అభివృద్ధి చేయాలని, బస్టాండ్ పరిసరాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం తాగునీటి సౌకర్యం, వెయిటింగ్ హాల్, కొత్త మరుగుదొడ్లు నిర్మించాలని దీంతో పాటు ఎక్స్‌ప్రెస్ బస్టాప్, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బస్‌డిపో నిర్మాణం చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఆర్‌టిసి అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి అభివృద్ధి పనుల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, గుగ్లోతు రవినాయక్, పుట్టి సందీప్, దేవుని రంజిత్, డీసీసీ కార్యదర్శి పోచమ్మల గణేష్, సీనియర్ నాయకులు బైరం కుమార్, చిలుక విరాట్, సుదీర్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి: అడిషనల్ కలెక్టర్ పాండు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** ప్రజాపాలన ,ప్రగతిపాలన ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ పాండు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సమానంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ట్రాన్స్ జెండర్ సమాజం ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అవసరమైన పరీక్షలు చికిత్స అందించేందుకు ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్నవైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ మరళీకృష్ణ, డాక్టర్ శశాంక్, వైద్యులు ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి పెద్ద పీట

సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు జగదేవ్‌పూర్ సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం ప్రధాన రహదారిపై రూ.5లక్షల వ్యయంతో నిర్మించే మురికి కాలువ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా రహదారిపై మురికి నీరు పారుతూ అస్తవ్యస్థంగా మారి ప్రయాణీకులకు ఇబ్బందిగా మారటంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మురికి కాలువ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ సభ అమోదం మేరకు పంచాయితీ నిధులతో పనులు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. అలాగే గ్రామాభివృద్ధి కోసం చేపడుతున్న పనులకు గ్రామస్థులందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### వరి సాగులో యాజమాన్య పద్ధతులు కీలకం

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** వరి సాగులో యాజమాన్య పద్దతులు అత్యంత కీలకమని, మండలంలో దాదాపు 9,100 ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు. గురువారం ఆరేపల్లి గ్రామంలో వరి పంటను పరిశీలించిన ఆయన, ముంజేయి (చిరుపొట్ట) దశ నుండి కోత వరకు సరైన యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగుబడి సాధ్యమని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి సుభాష్ తో పాటు రైతులు చిమ్మ మల్లేశం, చిమ్మ సంగమేశ్వర్ ఉన్నారు.

# మొహిసిన కిద్వాయ్ మృతి పట్ల తీవ్ర సంతాపం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:**మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి మొహిసిన కిద్వాయ్ మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ బాపూజీ తెలిపారు. ఆమె మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ మంత్రివర్గాల్లో కేంద్ర మంత్రిగా సేవలందిస్తూ దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విశేష కీర్తి పొందిన మహనీయురాలని కొనియాడారు.మొహిసిన కిద్వాయ్ పార్టీ లోపల కూడా కీలక బాధ్యతలు నిర్వహించి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలకు అండగా నిలిచారని తెలిపారు. ఆమె చేసిన సేవలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మొహిసిన కిద్వాయ్ ఆత్మకు శాంతి చేకూరాలని,ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు అందె మారుతీ బాపూజీ తెలిపారు.

# నేడు వేములవాడలో ఉచిత మెగా వైద్య శిబిరం..




**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణం ఈ రోజు మున్నూరు కాపు సత్రంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో మాతృశ్రీ మల్టీస్పెషల్టి హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రేడియలజిస్ట్ డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు సేవలు అందించనున్నారు. బీపీ, షుగర్, గుండె,కంటి, ఎముకలు, మహిళల ఆరోగ్య సమస్యలకు ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు అలాగే 2డి ఈకో, ఎక్స్‌రే, మామోగ్రఫీ, ఈసీజీ వంటి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వేములవాడ పట్టణ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 91000 33082, 96405 15720 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# పాఠశాల స్థలం కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు

## మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** పటాన్ చెరు పట్టణం నడిబొడ్డున ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ స్థలం కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఇందులో బాగంగానే పాఠశాల భవనాన్ని రాత్రికి రాత్రి కూల్చి వేశారని మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. ఈ విషయంలో కలెక్టర్ తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం పటాన్చెరు శ్రీ నగర్ కాలనీలో మంగళవారం రాత్రి కూల్చి వేసిన పాఠశాల భవనాన్ని బీజేపి నాయకులతో కలసి పరిశీలించారు. రాత్రికి రాత్రి కూల్చివేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఫోన్ చేసి కలెక్టర్, డిసిపికి ఫిర్యాదు చేసే వరకు కూల్చి వేతలు కొనసాగాయని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణకు పాఠశాల అడ్డుగా లేకున్నా ఎందుకు కూల్చి వేశారు. ఎవరు కూల్చి వేశారు. ఎవరు కూల్చారు. ఎవరి ఆదేశాలతో కూల్చారో సమగ్ర విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రహరికి ముందు ఉన్న దుకాణాలు తొలగించకుండా ప్రహరీ నుంచి పది అడుగుల దూరంలో ఉన్న భవనాన్ని రాత్రికి రాత్రి ఎందుకు కూలచాల్సి వచ్చిందని ప్రశ్నించారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం నిదులు మంజూరు చేసిన ప్రొసిడింగ్స్ చూపిస్తూ సర్వే రిపోర్ట్‌లను సైతం ఆయన ప్రదర్శించారు.



స్థానికంగా ఉన్న కొందరు ఆ భూమి పై వివాదం సృష్టించి కింద కోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు అన్ని కోర్డుల్లోను ఓడిపోయారని గుర్తు చేశారు. పాఠశాల స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించాలని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందన పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులను పంపి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఉదాసీనంగా వ్యవహరించారని ఆరోపించారు. ఇప్పటికైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు. జాతీయ రహదారి విస్తరణకు పాఠశాల కూల్చి వేతకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

# బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల హక్కులను హరిస్తుంది



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల హక్కులను హరిస్తుందని, ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశంలో ఫోటో క్యాప్చరింగ్ ఎన్‌రోల్‌మెంట్ విధానంపై సమస్యలు ఏర్పడుతున్నాయని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ఆరోపించారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రం నుంచి డిఆర్డిఒ కార్యాలయ డిఆర్పి సంతోష్ ఉపాధి హామీ పథకంలో ఎన్ఎంఎం వ్యవస్థ కెవైసి విధానంపై కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని కూలీలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గడివిచెరువులో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశానికి వెళ్లి ఉపాధి హామీ పథకం ఉద్దేశాలను కూలీల సౌకర్యాలను నీరు నీడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగునా ఉల్లంఘిస్తూ పనికి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని యదావిధంగా కొనసాగించాలని కేంద్ర ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్, టిఏ రవితేజ, కార్యదర్శి నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమలి, కూలీలు ఉన్నారు.

# నూతన కాలనీలకు మంచి నీరు అందించాలి

## జల మండలి ఎండి అశోక్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** పటాన్‌చెరు నియోజకవర్గంలోని జలమండలి పరిధిలో గల నూతన కాలనీలకు సైతం రక్షిత మంచినీరు అందించేందుకు నిధులు కేటాయించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డిని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రదానంగా అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డి పేట గ్రామం రాజరాజేశ్వరి కాలనీ పేజ్ 2 సృజన లక్ష్మి కాలనీ పేజ్ 4, టైలర్స్ కాలనీ బింగమయ్య కాలనీ కె ఎస్ ఆర్ కాలనీలలో మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రతి రోజు ట్యాంకర్లు ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. పైన పేర్కొన్న కాలనీలలో నూతన పైపు లైన్ల ఏర్పాటు కోసం ఇప్పటికి ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని రెండుకోట్ల నిధులు మంజూరు చేస్తే నీటీ సమస్య శాశ్విత పరిష్కారం లబిస్తుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి అతి త్వరలో నిధుల మంజూరుక ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు.



# నాడు ఏడ్చాడు... నేడు ప్రజలను ఏడిపిస్తున్నాడు

## కోరుకొండ చందర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**రామగుండం లో ఎమ్మెల్యే పాలన పట్ల ప్రజలందరూ అసంతృప్తిగా ఉన్నారనీ, నాడు ఎన్నికల సమయంలో దొంగ ఎడ్పులు ఎడ్చి అధికారం రాగానే నేడు ప్రజలనుఎడిపిస్తున్నడని రాష్ట్రవ్యాప్తంగా దొంగ ఓట్ల నిర్మూలన బిఆర్.ఎస్ పార్టీ అధినాయకత్వం తీసుకున్న విధానాలకు కట్టుబడి రామగుండం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ గురువారం జరిగిన రామగుండం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క ఓటు దుర్వినియోగం అయినా ఆయా అభ్యర్థుల భవితవ్యమే మారుతుందని అన్నారు.ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి మాజీజెడ్‌పిటిసి అముల నారాయణ, మురలీధర్ రావు, నాయకులు కౌశిక, హరి ,నడిపెల్లి మురలీధ ర్ రావు ,మాజీజెడ్‌పిటిసి ఆముల నారాయణ ,కార్పోరేట ర్లు సమ్మయ్య యాదవ్, మేకల శారదా ,కరక పద్మ శ్రీనివాస్ రెడ్డి చతోకల రమేష్‌చ గుర్రం ముత్యాలు చ నా యకులు నారాయణ,దాసు మారుతి పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్ట రాదని ఎస్ ఐ రాహుల్ రెడ్డి వి జ్ఞప్తి చేశారు. రోడ్లపై ధాన్యం అరబెట్టడం వలన వాహవదారులు ప్ర మాదాలకు గురయ్యే అవకాశాలు ఉంటాయని , ద్విచక్ర వాహన దా రుల ప్రాణాలు పోయే ప్రమాదాలు ఉంటాయని ఎస్ ఐ తెలిపారు. ధా న్యం రోడ్లపై అరబెట్టడం మూలంగా రాత్రి సమయాల్లో వాహ నదారులు ధాన్యం కుప్పలను గుర్తించక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలను నివారించుటకు రైతులెవరు రోడ్డుపై ధాన్యాన్ని ఆరబోయ రాదన్నారు. తమ విజ్ఞప్తిని ఖాతరు చేయకుండా రైతులు ఎవరైనా రోడ్లపై ధాన్యం ఆరబెడితే ధాన్యం యజమానిపై చ ట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై కె . రాహుల్ రె డ్డి హెచ్చరించారు.

# రజక సంఘం ప్రహరీ గోడ ప్రారంభం

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :**మండల కేంద్రంలోని రజక సంఘానికి ఎన్నికలలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ రూ.3.50 లక్షలతో గురువారం రజక సంఘం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో రాజ్యసబ సభ్యులు కెఆర్.సురేష్‌రెడ్డి కేటయించిన ప్రత్యేక నిధులచే ప్రహరీ గోడకు రూ.3 లక్షల 50 వేలతో ప్రారంభించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రజక సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, సురేష్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువలతో ఘనంగా సన్మానించామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మైలారం సుధాకర్, అధ్యక్షులు నరేందర్, అహ్మద్, సుభాష్‌గౌడ్, బద్రి, రాజేశ్వర్, అక్షయ్, నాగేష్, భూమేశ్వర నాయకులు , రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఠానాకలాన్‌లో ఉపాధ్యాయుల ముందస్తు బడిబాట

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ బడి ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు ఐఐటీ పౌండేషన్ కోర్సుల కోసం వేల రూపాయాలు ఖర్చు చేస్తూ ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ధోరణిని మార్చేందుకు ఠానాకలాన్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ బడిలోనే ఐఐటి విద్యను ప్రవేశపెడుతున్నట్లు ఉపాధ్యాయులు ప్రకటించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చేందుకు గ్రామం తరపున ప్రత్యేక ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి బోధించనున్నామన్నారు. మన ఊరి పిల్లలు బయట ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకూడదు. మన పాఠశాలలోనే కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తాం. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని గ్రామ సర్పంచ్ గింటే అలేఖ్య శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గింటే అలేఖ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ చింతల వారి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టి దందా అవాస్తవం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సిఫారసు లేఖల పేరిట మట్టి దందా జరుగుతోందని ఒక వార్తా పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా నిరాధారమని శ్రీరాంపూర్ ఏరియా అధికార ప్రతినిధి ఎస్ అనిల్ కుమార్ అన్నారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కార్పొరేట్ అధికారుల అనుమతులతోనే మట్టిని అందజేస్తున్నామని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకంగా జరుగుతోందని స్పష్టం చేశారు. మట్టి తరలింపు అంతా సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే జరుగుతుందని అనిల్ కుమార్ తెలిపారు. అవినీతి ఆరోపణలకు సంబంధించి ఎవరి వద్దనైనా ఆధారాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.